సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 28, ఫిబ్రవరి 2024 పేజీలు - 8


# మంత్రి ఉత్తమ్ దంపతులను కలిసిన కోదాడ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి




కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాసరెడ్డి నియమించడడంతో హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. బుడిగం నరేష్, శిరంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దావకానలను ఆకస్మిక తనిఖీ

8లో

### రాష్ట్ర ప్రభుత్వం వెంటనే

# కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి పంటలను కాపాడాలి

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 10-20 టిఎంసీల నీటిని తీసుకొచ్చి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కనీసం ఒక్క తడికి అయినా నీరు అందిచాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నల్గొండ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి నెల తరువాత తెలంగాణలో మంచి నీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను ముందుగానే అర్ధంచేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం అన్నదాతలు బోర్ల కింద, బావుల కింద వ్యవసాయం చేస్తున్నారని, వేసవి రాకముందే భూగర్భజలాలు ఎండిపోయి నీళ్ళు లేక వరిచేలు పొట్టదశలో ఉన్న పంటలన్నీ ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాలు అత్యధిక వర్షపాతం నమోదు కావడం వలన చెరువులు, కుంటలు నిండు కుండలుగా కనిపించాయని, పంటలు సమృద్ధిగా పండాయన్నారు. ఇప్పుడు దురదృష్టవశాత్తు వర్షాభార పరిస్థితుల వచ్చాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, శ్రీశైలం, నాగార్జునా సాగర్ ప్రాజెక్టులలో నీరు లేకపోవడం వలన ఆయకట్టు కింద క్రాప్ హాలిడేలు ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి నీటిని తీసుకురావాలని సూచించారు.



# రాష్ట్ర ప్రభుత్వానికి ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వనికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రోజు రాష్ట్ర సచివాలయంలో 500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీల్లో మరో రెండు గ్యారెంటీలను అమలు చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. జీవో రిలీస్ చేసినందుకు గ్యారెంటీల అమలుకు దశ దిశ నిర్దేశం చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలి

### ఎస్పీ చందనా దీప్తి



నల్గొండ జిల్లా బ్యూరో: జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు దికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు గురించి అడిగి ఇన్వెష్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులు క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిల ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాముల నాయక్, యస్బి డిఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, దేవరకోండ డిఎస్పీ గిరిబాబు, డిసిఆర్బి డిఎస్పీ సైదా, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ, సి.ఐ.లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### డిఆర్డిఓ నాగిరెడ్డి

8లో

# పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

### విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్




చివ్వెంల, మేజర్‌న్యూస్ : జిల్లాలో వచ్చే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఆ దిశగా విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజున పోలింగ్ బూతులలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలన చేసుకోవాలని అలాగే పోలింగ్ బూతు లోపల, బయట నిరంతరం సూక్ష్మ పరిశీలన చేస్తుండాలని తెలిపారు. పోలింగ్ ముందురోజే మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఈవిఎంలు అమర్చే విధానాన్ని, మాక్ పోలింగ్, ఓటర్లు ఓటించ్ చేసే విధానం, అదేవిధంగా పోలింగ్ ఏజెంట్ల నియామకాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ డిఎఐ శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం బాపూజీ, ఎన్నికల పరివేక్షకులు శ్రీనివాస రాజు, రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ వి రమేష్, పి. వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్రీనివాస్, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డికి ఘన సన్మానం



నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మండల కేంద్రానికి చెందిన తీగల గిరిధర్ రెడ్డిని మండల నాయకులు మంగళ వారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండపల్లి సాగర్, బండపల్లి యాదగిరి, కోటిరెడ్డి, పసుల అశోక్ యాదవ్, చిర్ర శ్రీనాథ్, లింగాల రాజు, మహేష్, కిరణ్ కుమార్, సంపత్, వాసు, మల్లేష్, యాదగిరి, లింగయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లతో కలసి 2కె వాకధాన్ నిర్వహణ




భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఫైనాన్షియల్ లిబరసీ వీక్ 2024లో భాగంగా ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం లీడ్ బ్యాంక్ మంగళవారం భువనగిరి పట్టణంలో ఉదయం 7 గంటలకు బ్యాంకర్లతో కలసి 2కె వాకధాన్ నిర్వహించారు.ఈ వాకధాన్‌ను భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంబమై ఎంపిడివో కార్యలయం వరకు తిరిగి అక్కడ నుండి మరల ప్రభుత్వ .ఊనియర్ కళాశాల మైదనం వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమమును ఎల్‌డిఎం శ్రీరామకృష్ణ,ఇతర బ్యాంక్ సిబ్బంది జెండా ఊపి ప్రారంబించారు.పిబ్రవరి 26 నుండి మార్చ్ 1వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని ఆర్‌బిఐ "మేకే రైట్ స్టార్ట్ బికాంమ్ పైనాన్షియల్ స్మార్ట్" అనే థీమ్‌తో నిర్వహించినారు.

# పేద ముస్లీంలకు రంజాన్ తోఫా పంపిణి

భువనగిరి, మేజర్‌న్యూస్ ః రంజాన్ పవిత్ర పండుగననుసరించి భువనగిరి పట్టణం లోని పేద ముస్లీంలకు అల్ ఇమాం విద్యా సంస్ద అద్వర్యంలో రంజాన్ సరుకులను వితంతువుల సంరక్షణ సంఘం అధ్యక్షులు షహీద్ ఫహీం హైద్రాబాద్ వారి సౌజన్యంతో సుమారు రూ॥2వేల విలువ గల సరుకులను అందజేసారు. మంగళ వారం భువనగిరి ఏరియా పారిశ్రామిక వాడలో అల్ ఇమాం సంస్ద ఉపాధ్యక్షులు భువనగిరి ప్రాజెక్ట్ ఇంచార్జ్ సయ్యద్ రజా హుస్సేన్ ఆద్వర్యంలో సుమారు 200 మంది పేద ముస్లీంలకు అందజేసారు.ఈ పవిత్ర రంజాన్ మాసంలో పేద ముస్లీంలు కూడ అందరితో సమానంగా పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో సంస్ద సభ్యులు సయ్యద్ అద్నాన్ రజా, షీయ ముస్లీం సంఘం భోధకులు షమ్స్ అబ్బాస్ నఖ్వీ,మత పెద్దలు పాల్గొన్నారు.



# భువనగిరి మున్సిపాలిటి సేవలను ప్రజలు సద్వినీయోగం చేసుకోవాలి

– ఓంప్రకాశ్



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాలిటిలో నూతనంగా తీసుకు వచ్చిన "భువనగిరి మున్సిపాలిటి ఆఫ్ "ను భువనగిరి మున్సిపాలిటి ప్రజలకు సద్వినీ యోగం చేసుకోవాలని ఎఎస్‌సిఐ ప్రతినిధులు ఓం ప్రకాశ్, అవినాష్ తెల్పా రు. ఈ సందర్భంగా ఈ యాప్‌పై మున్సిపాల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ యాప్ లో ముఖ్యమంగా పౌర సేవలతో పాటుగా సెప్టిక్ ట్యాంకులను ఖాళి చేయాడానికి ప్రత్యేకమైన లింకును అందుబాటులోకి తేవటం జరిగినదని తెల్పారు.ఇట్టి విషయంను సిబ్బందికి అవగాహన కల్పిస్తు,పట్టణ ప్రజలు కూడ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా,ప్రజలకు ఎమైన సమస్యలు ఏర్పాడితే ఈ యాప్ ద్వార తెలియపరచవచ్చునని తెల్పారు.అనంతరం మల్ శుద్దికరణ కేంద్రంను సందర్శిం చడం జరిగినది.ఈ కార్యక్రమములో ఎఎస్‌సిఐ ప్రతినిధులు ఓం ప్రకాశ్, అవినాష్,ఎస్సై ప్రసాద్,దోసపాటి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో

# సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన




భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యా సంస్దం శ్రీ నవభారత్ డీగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం కళాశాల విద్యార్దిని విద్యార్దులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమమును కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ ఆధ్యక్షతన నిర్వహించారు.కళాశాలలోని ఎస్.ఎస్.టి ఎన్జీవో సహకారంతో నిర్వహించిన కార్యక్రమమునకు ముఖ్యఅతిధిగా కెనరా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీరామకృష్ణ పాల్గోని మాటలాడుతు అర్థిక వ్యవహరాలు రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన సంస్దల ద్దార చేయాలని,ఫిక్స్ డిపాజిట్లు,పొదుపులు చేయాలని,అధిక వడ్డీలకు ఆశపడి అపరిచిత వ్యక్తులు పంపిన అన్‌లైన్ లింకులపై క్లిక్ చేయకూడదని సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో లీడ్ బ్యాంక్ అసిస్టేంట్ మేనేజర్ ప్రీతి,ఎస్.ఎస్.టి కో అర్డినేటర్ కె.నాగరాజు,కౌన్సిలర్లు యుగంధర్,మహేష్,కరుణాకర్,శ్రీనివాస్,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు సర్వం సిద్ధం

తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ః ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28వ తేది నుండి ప్రారంభం కానున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ మోడల్ కాలేజ్, తిరుమర సహకార జూనియర్ కాలేజ్‌లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. తెలంగాణ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 256 మంది, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 248 మంది కాగా తిరుమల సహకార జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 194 మంది, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 192 మంది హాజరుకానున్నారని ఛీఫ్ సూపరిడెంట్ వేముల బాలరాజు తెలిపారు.



# తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ అవిశ్వాసానికి నోటీసులు



తిరుమలగిరి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ ః తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజ.ఉ రజని రాజశేఖర్‌పై అవిశ్వాసానికి కౌన్సిలర్లు సిద్ధమవుతున్నారు. 10 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన తీర్మాన పత్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకట్రావుకు అందజేశారు. మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో బీఆర్‌ఎస్ నుంచి 11 మంది, కాంగ్రెస్ తరుపున నలుగురు గెలిచారు. ప్రస్తుతం పది మంది కౌనిలర్లు అవిశ్వాస తీర్మాన పత్రంపై సంతకాలు చేశారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## నూనె సురేష్



దేవరకొండ మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ ఏడు వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ నల్గొండ ఇంచార్జీ నూనె సురేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల రాజకీయ పార్టీ నల్గొండ జిల్లా ఇంచార్జీ నూనె సురేష్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు పెండింగ్ ఫీజుల చెల్లిస్తేనే సర్టిఫికేట్లు ఇస్తామని కాలేజీ యాజమాన్యం అంటున్నారని, పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్‌టికెట్‌లు ఇవ్వని కాలేజీ యానమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

# సోమప్ప జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరుడుచర్ల మండలం సోమారం గ్రామపంచాయతీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం నేరేడుచర్ల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సైదులు అధ్యక్షతన ఉత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ సైదులు మాట్లాడుతూ మార్చి 7 నుండి 11 వరకు జాతర జరుగుతుందని భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివిధ శాఖల అధికారులను కోరారు. హుజూర్‌నగర్ ఎస్సై జనన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతర ప్రాంతంలో కల్లు, మద్యం లేకుండా జాగ్ర త్తలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఆలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి, ఆలయ ప్రధాన పూజారి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఫాసిజం దేశంలో జడలు విప్పి నాట్యం చేస్తుంది



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఫాసిజం , నాసిజం తరహాలో దేశంలో పరిపాలన సాగుతుందని వివిధ రంగాలకు చెందిన పలువురు వక్తలు అన్నారు. మతోన్మాదాన్ని, మతతత్వాన్ని ప్రతిఘటించకపోతే దేశం ఫాసిజంవైపు పయనిస్తుందని స్పష్టం చేశారు. ఫాసిజం మూలాలను ధ్వంసం చేయడానికి మరో ఎర్రసేన అవసరమని నొక్కిచెప్పారు. ఆల్ ఇండియా ప్రొగ్రెసివ్ ఫోరం (ఎఐపిఎఫ్) ఆధ్వర్యంలో కె.ఎల్.మహేంద్ర రాసిన ఫాసిజం మూలాలు పుస్తకావిష్కరణను ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్రాజ్, ఎఐపిఎఫ్ నాయకులు మర్ల సోమసుందర్, వీక్షణం సంపాదకులు కె.వేణుగోపాల్, రచయిత పింగలి చెతన్య, స్కైలాబ్ బాబు, ఎఐపిఎఫ్ నాయకులు అన్వర్పాషాలు ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం, ఎస్.ఎన్.రెడ్డి భవన్లో జరిగిన సభలో ఆవిష్కరించారు. కె.వేణుగోపాల్ మాట్లాడుతూ... ఫాసిజం దేశంలో జడలు విప్పి నాట్యం చేస్తుందని అన్నారు. ఎక్కడ అధికారం ఉంటుందో, ఎక్కడ సంపద ఉంటుందో అక్కడ ఫాసిజం ఉంటుందని చెప్పారు. ఫాసిజం మూలం హైందవ హిందూ బ్రహ్మణ సంస్కృతి అని అన్నారు. హైందవత్వానికి ప్రేమ, కరుణ, దయ లేదని అన్నారు. కాళోజీ చెప్పినట్లుగా, అణిచివేయడమే ఫాసిజమని అన్నారు. విద్యలో, రాజకీయంలో మతం ఉండకూడదని, లౌకికవాదం అంటే అసమానతలు లేని సమానత్వాన్ని సూచించేదని ఆయన గుర్తు చేశారు. మతంలో రాజ్యం ఉండకూడదని, జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేశారు. ఫాసిజం నాలుగు పాదాల మీద నడుస్తుందని... ఆర్ఎస్ఎస్ అంటే హింసా, దోపిడీ, పీడన చేసే సంస్థ అని అన్నారు. ఎస్.బాల్రాజ్ మాట్లాడుతూ ... ఫాసిజం ఉన్నంతకాలం పెట్టుబడిదారి సంస్థ విధానం ఉంటుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారి విధానం వల్ల, ఫాసిజం వల్ల శ్రామికవర్గం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని, ఫాసిజాన్ని అంతం చేయాలని పిలుపునిచ్చారు. రచయిత పింగళి చెతన్య మాట్లాడుతూ.. మతోన్మాద భావాజాలం పేరుతో ప్రధాన మంత్రి మోడీ భూమి విడిచి నీళ్ళల్లో పూజలు చేస్తున్నారని ఎద్దేవచేశారు. దేశంలో ఫాసిజం అడుగులు వేగంగా పడుతున్నాయని, ఫాసిజాన్ని అంతమొందించడానికి కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు. మాట్లాడలంటే, భావవ్యక్తీకరణ చేయాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో బయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, గట్టిగా మాట్లాడితే దాడులు చేయటం, జెల్లో పెట్టటం జరుగుతుం దన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ దేశం ఫాసిజం వైపు పయనిస్తుందని ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. మతం వ్యక్తిగతం అయినప్పటికీ ప్రజలను అజ్ఞానంలో ఉంచడానికి మతం పనిచేస్తుందని అన్నారు. మతాన్ని, రాజ్యాన్ని, దేవున్ని బిజెపి మిలితం చేసి బిజెపి రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటుందన్నారు. మానవ మారణహోమాన్ని సృష్టించడానికి మతాన్ని రాజకీయాల్లో చొప్పిస్తున్నారని విమర్శించారు. అన్వర్పాషా మాట్లాడుతూ మత విద్వేషాలు సృష్టిస్తూ మతోన్మాద దేశంగా మార్చి ఉన్మాదపాలన సాగించేం దుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ రూపమే ఫాసిజం రూపమని అన్నారు. హిందూ దేశంగా భారతదేశాన్ని ఎలా మార్చాలని ఆర్ఎస్ఎస్ నాయకులు హెగ్డేవార్ ఇటలీవెళ్ళి ఫాసిజాన్ని అధ్యయనం చేశారని ఆరోపించారు. ఆల్ ఇండియా ప్రొగ్రెసీవ్ ఫోరం నాయకులు మర్ల సోమసుందర్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో దేశం ప్రమాదకరంలో ఉందని, వీధుల్లోకి వచ్చి పోరాటం చేయాల్సిన తరుణం ఆసన్నమైందని చెప్పారు. ఆర్ఎస్ఎస్ చేస్తున్న హైందవభావాజాల ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. హైందవ మతత త్వాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్కు రాజ్యాంగంపై నమ్మకం లేదని, అందుకే జాతీయ జెండా ఎగురవేయకుండా కాషాయ జెండాను ఆర్ఎస్ఎస్ ఎగురవేస్తుందని, ఇదేనా దేశభక్తి అని ప్రశ్నించారు. ఆల్ ఇండియా ప్రొగ్రెసీవ్ ఫోరం నాయకులు స్టాలిన్ స్వాగతోపన్యాసం చేసి సమావేశానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. అతిథులు ఫాసిజం మూలాల పుస్తకాలను సభలో పాల్గొన్నవారికి అందజేశారు.

# విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి రావాలి

## కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ స్వామి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయడానికి ఆసక్తి చూపించాలని సీఏ వేణుగోపాల్ స్వామి అన్నారు. దేశ జనాభాలో యువకుల శాతమే అధికంగా ఉందని తెలపారు. ఏ దేశానికైనా శక్తివంతమైన యువత పెట్టనికోట. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్నదేశం మనది. యువత బాగుంటే దేశం బాగుంటుంది. యువత ప్రగతి పథంలో దూసుకెళ్తే దేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలబడుతుంది. యువతతోనే రాజకీయాల్లో మార్పు సాధ్యమని వేణుగోపాల్ స్వామి పేర్కొన్నారు. సామాన్య యువకులు సైతం పార్లమెంట్ లో అడుగుపెట్టాలని, దేశ భవిష్యత్తు, జాతి భవిష్యత్తు యువతపైనే ఉంది. పాలన, రాజకీయపరమైన నిర్ణయాల్లో యువత పాత్ర తప్పక ఉండాలి ప్రభుత్వం ఏం చేస్తుందో యువత పట్టించు కోవడం మొదలుపెట్టాలి. రాజకీయ వ్యవస్థలో మారుప తెచ్చే సత్తా యువతకు ఉందన్నారు. వర్తమానంలో పాలనపరమైన, రాజకీయపరమైన నిర్ణయాల్లో యువ త పాత్ర తప్పక ఉండాలని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో యువత భాగస్వా మ్యం బలంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో యువ జన కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు.

# టోయమ్ స్పోర్ట్స్ లిమిటెడ్. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో భాగస్వామ్యాన్ని ప్రకటించింది

## లీగ్ కన్సల్టెంట్లుగా ఐటిడబ్ల్యు స్పోర్ట్స్‌లో రోప్ చేయబడింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలోని ఏకైక బి.ఎస్.ఈ –లిస్టెడ్ స్పోర్ట్స్ కంపెనీ అయిన టోయం స్పోర్ట్స్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థ పసిఫిక్ స్టార్ స్పోర్ట్స్ ద్వారా వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ తో తన భాగస్వామ్యాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందనీ సంస్థ ఓ ప్రకటన లో వెల్లడించింది. ఈ ముఖ్యమైన భాగస్వామ్యం టి.ఎస్.ఎల్ యొక్క గణనీయమైన పెట్టుబడిని సూచిస్తుందనీ ,రాబోయే టి –20 క్రికెట్ లీగ్లో, యునైటెడ్ కింగ్డమ్లోని ఎడ్జ్బాస్టన్లో జూలై 3 నుండి జూలై 13, 2024 వరకు జరగాల్సి ఉంది. డబ్లయు. సి.ఎల్, ఇంగ్లాండ్ మరియు వేల్స్ క్రికెట్ బోర్డ్ చే ఆమోదించబడింది, ఇది జబావా ఎంటర్టైన్మెంట్ యొక్క సృష్టి, ఇది భారతదేశం మరియు దుబాయ్లో మూలాలను కలిగి ఉన్న ప్రముఖ బాలీవుడ్ చలనచిత్ర మరియు సంగీత నిర్మాణ సంస్థ. ఆకట్టుకునే లైనప్తో, లీగ్లో యువరాజ్ సింగ్, కెవిన్ పీటర్సన్, షాహిద్ అఫ్రిది, క్రిస్ గేల్, హర్భజన్ సింగ్, సురేశ్ రైనా, బ్రెట్ లీ మరియు మరెన్నో దిగ్గజ ఆటగాళ్లతో సహా గత సంవత్సరం నుండి దిగ్గజ క్రికెట్ ఆటగాళ్లు ఉంటారనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు. స్టార్–స్టడెడ్ సమిష్టికి జోడిస్తూ, బాలీవుడ్ సూపర్ స్టార్ అజయ్ దేవగన్ యొక్క సహ–యజమానిగా చేరాడు, ఈ అసాధారణ క్రికెట్ ప్రదర్శనకు తన మద్దతు మరియు ఉత్సాహాన్ని తీసుకువచ్చాడు. టోర్నమెంట్ ప్రదర్శనకు భారతీయ ప్రయాణ సంస్థ ఇజీ మై ట్రిప్ సంస్థ ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. దబ్ల్యూ సి.ఎల్ యొక్క ప్రారంభ ఎడిషన్ గ్లోబల్ 20 మహోత్సవంగా ఉంటుందని వాగ్దానం చేసింది, క్రికెట్ పవర్హౌస్లు ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్తాన్, సౌత్ ఆఫ్రికా మరియు వెస్టిండీస్లకు చెందిన ఆటగాళ్లను ప్రదర్శిస్తుంది. దిగ్గజ మాజీ క్రికెటర్లు మరియు ప్రస్తుతం కాంట్రాక్ట్ లేని ఆటగాళ్లు పాల్గొంటున్నందున, లీగ్ అభిమానులకు వ్యామోహంతో నిండిన థ్రిల్లింగ్ అనుభవాన్ని అందిం చడం లక్ష్యంగా పెట్టుకుంది. జబావా ఎంటర్టైన్మెంట్ డైరెక్టర్ హర్షిత్ తోమర్, ప్రపంచ స్థాయిలో క్రికెట్, టెన్నిస్ మరియు మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ను ప్రోత్సహి ంచడంలో చురుగ్గా పాల్గొంటున్న ప్రముఖ భారతీ య క్రీడా సంస్థ అయిన టోయమ్ స్పోర్ట్స్ లిమిటెడ్ మరియు పసిఫిక్ స్టార్ స్పోర్ట్స్తో భాగస్వామ్యం గురించి ఉత్సాహాన్ని తెలియజేశారు. వివేక్ చంద్ర నేతృత్వంలోని ఐటీడబ్ల్యూ మేనా క్రీడా రంగంలో ప్రముఖ సంస్థ అని, వారి మద్దతుకు తాను నిజంగా కృతజ్ఞతలు తెలువుతున్నానన్నారు. ఇది ఫలవంతమైన భాగస్వామ్యం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రవీంద్రభారతికి 'దాహం' వేస్తుంది!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : రవీంద్రభారతికి దాహం వేస్తుంది..అవునండీ ఇది నిజం..! ప్రపంచప్రఖ్యాతిగాంచిన రవీంద్రభారతిలో త్రాగేందుకు మంచినీరు లేదు..ఆశ్చర్యం కదా..ఎవరి బాటిల్ వాళ్ళే తెచ్చుకోవాలి..లేదంటే సాంస్కృతికకార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేకంగా వాటర్ బాటిల్స్‌ను ఏర్పాటుచేసుకోవాలి. మరి రవీంద్రభారతి మూడు అంతస్తుల్లో ఉండే ఉద్యోగులకు దాహం తీరేదెలా అంటారా...వారు కూడా మినరల్ వాటర్ క్యాన్లు వేయించుకుంటారు.మరి స్వీపర్లు, సెక్యూరిటీ వాళ్ళు మాత్రం బైట హోటల్‌కు వెళ్ళి ,బైట నల్లాల నుండి వాటర్ బాటిల్స్‌లో నింపుకోని రావాలి. ప్రభుత్వ కార్యక్రమాలకు జీహెచ్ఎంసీ వాటర్ ప్యాకెట్స్ అందిస్తుంది..ఇది మరీ విశేషం కదా..!మరి నగర మంచినీటి సౌకర్యం రవీంద్రభారతికి లేదా అంటే ఉంది.కానీ ఆ నీళ్ళను త్రాగేందుకు అందుబాటులో ఉంచడం లేదు. అసలే ఎండాకాలం.రవీంద్రభారతిలో ప్రతిరోజూ మూడుపూటలా కార్యక్రమాలు జరుగుతాయి. ఇటీవల పాఠశాలల వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. బాలలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. ప్రభుత్వం మారడంతో రవీంద్రభారతిలో తరచూ ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతున్నాయి. జనాలు పెద్దసంఖ్యలో హాజరవుతున్నారు. గతంలో రవీంద్రభారతి ప్రాంగణంలో హోటల్ ఉండేది. హోటల్‌కు ఎన్నిసార్లు టెండర్లు వేసినా కరోనా అనంతరం ఎవ్వరూ రవీంద్రభారతిలో హోటల్ తెరిచేందుకు ముందుకు రాకపోవడం ఒక నెగటివ్ అంశం.ఏది ఏమైనా జగత్ప్రసిద్ధి చెందిన రవీంద్రభారతిలో మంచినీటి సౌకర్యానికి ప్రత్యేక ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం,సాంస్కృతికశాఖ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ప్రేక్షకులను,సందర్శకులను విస్మయం కల్గిస్తుందనడంలో సందేహం లేదు.ఎండాకాలం దాహం మహాప్రభో అని సందర్శకులు వేడుకుంటున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఎలా?గత ప్రభుత్వానికి విభిన్నంగా మంచి చేయాలని ఆరాటపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధులు,సాంస్కృతిక శాఖ అధికారులు రవీంద్రభారతిలో ఉచిత మంచినీటి సౌకర్యం కల్పించడంలో శ్రద్ధ వహించాలి.ప్రభుత్వం తలచుకుంటే స్వచ్ఛంధసంస్థలు,కార్పొరేట్ సంస్థలు కూడా మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ముందుకు వస్తాయి కదా అని సందర్శకులు సూచిస్తున్నారు.

# ఇందిరా నగర్ బస్తీ వాసులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెచ్చిన కళ్యాణ లక్ష్మి పథకంతో పేదల ఇంట కళ్యాణం .. కమనీయంగా మారిందని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్లోని డెవలప్మెంట్ కార్యాలయంలో ఇందిరానగర్ బస్తీకి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచనల మేరకు చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు లలిత, పప్పీ బాయిలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కెసిఆర్ కు రుణపడి ఉంటారని అన్నారు. ఈ పథకంతో పేదల ఇంట అమ్మాయిల పెండ్లి తల్లిదండ్రులకు పండుగల మారిందని అన్నారు. రోజురోజుకు పెండ్లిల్ల ఖర్చు పెరిగిపోతున్న నేపథ్యంలో, కెసిఆర్ ముందుచూపుతో బాలికలకు అండగా నిలిచేందుకు ఈ పథకాన్ని తెచ్చాడని అన్నారు. ఈ పథకంతో పేదల ఇండ్లలో బాల్య వివాహాలు తగ్గి, సరస్వతి పుత్రికలు తయారు కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా మారిందని వివరించారు. తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి



కేసీఆర్ ప్రకటించిన ప్రతి పథకం దేశానికే దిక్సూచిగా మారడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి రామన్ గౌడ్, మహేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నాగార్జున ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్‌లో పదవ తరగతి విద్యార్థులకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లా తేజ సహకారంతో మంగళవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి 10వ తరగతిలో 10/10 జీపీఏ సాధించాలని, దాని దిశగా చాలా శ్రమించాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నెల్లుట్ల మహేష్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఇరుగు కిరణ్ కుమార్, చిర్ర శ్రీనాథ్, బొల్క సైదులు యాదవ్, పాల్వాయి లవన్,రాజ్ కుమార్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన పొనుగోటి రంగమ్మ ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక క్వింటా బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, మాజీ రైతు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, మాజీ వార్డ్ మెంబర్ గాజుల ఉపేందర్, నాయకులు బొడ్డు సూరయ్య, లక్ష్మయ్య, నెల్లుట్ల మల్లయ్య, సోమయ్య, నరసయ్య, జానయ్య, వెంకన్న, శ్రీనివాస్, ఆంధ్రయ్య, వెంకటేశ్వర్లు, అమృతయ్య, సుందరయ్య, మధు, ప్రవీణ్, లింగయ్య, వెంకన్న,సంకిపాంచి తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 25,10,779.

# స్వరాజ్య పాదయాత్ర స్ఫూర్తితో రాజ్యాధికారాన్ని సాధించుకుందాం

## – నల్ల నరేందర్



భువనగిరి మేజర్‌న్యూస్ః ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారాదన్ మహరాజ్ చేసిన 10,000 కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర స్ఫూర్తితో బీసీ,ఎస్సీ,ఎస్టీలు రాజ్యదికారాన్ని సాధించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణానికి వచ్చి ఒక సంవత్సరం కాలం అయిన సందర్భంగా స్దానిక హైద్రాబాద్ చౌరస్దా వద్ద ఏర్పాటు చేసిన శిలా ఫలకానికి పూలు వేసినారు. అనంతరం మాటలాడుతు రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని తెల్పారు. వేల సంవత్సరాలుగా అణచివేయబడిన కూలాల ప్రజలకు రాజ్యాదికారం వలననే పూర్తి స్వేచ్ఛ లబిస్తుందని తెల్పారు. భారత రాజ్యాంగంను పూర్తిగా అమలు చేస్తేనే భూతల స్వర్గంగా భారతదేశం అవుతుందని తెల్పారు. కాని అగ్రవర్ణ కూలాలు ఎప్పటికి అపని చేయరు అని అన్నారు. అందుకే 93శాతం ఉన్నం అందరం ఎకమైనప్పుడే అది సాధ్యం అవుతుందని తెల్పారు. రాజ్యాధికార లక్ష్యంతోనే ధర్మ సమాజ్ పార్టీ ఏర్పాడినదని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా కో కన్వీనర్ సందేల మహేష్,జిల్లా నాయకులు శ్రీకాంత్,జమ్ముల శ్రీకాంత్,నరేందర్ తదితరులు పాల్గోన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం





హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని, మారేపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అధికారులు, అనుముల తహసిల్దార్ జయ శ్రీ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఘనంగా జరిగే రథోత్సవంలో మారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. పద్మావతి అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఫిబ్రవరిలో రథసప్తమి నాడు మొదలుకొని 10 రోజులు తలంబ్రాలు ఉత్సవాలు జరుగుతాయి. ఈ దేవస్థానానికి ప్రాముఖ్యత మైనచరిత్ర కలదు. 400 సంవత్సరాల క్రితం వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి 280 ఎకరాల భూమి కలదు. గవర్నమెంట్ ఆధీనంలో ఉన్నది .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి ధర్మకర్త వెంకన్న ఈవో నాగిరెడ్డి పూజారి శేషచార్యులు. ఇత్తడి ఉయ్యాల ధర్మకర్త కోట్ల సూర్యప్రకాష్ 1లక్ష 16 వేలు రూపాయలతో చేయించడం జరిగినది. రేషన్ డీలర్ అశోక్, ఆర్ఐ శంకర్, డిటి రామకృష్ణ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సత్యసాయి రామారావు అంగన్వాడీ టీచర్సతదితరులు పాల్గొన్నారు.



మారేపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ మిట్టపల్లి వెంకన్న, మాజీ చైర్మన్ మేడి ఏడు కొండలు, ఏఓ నాగిరెడ్డి, ఎస్కే సైదా, వినయ్, యాదయ్య, మురళి, నాగేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండంలంలోని జనంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చలమల్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో, జనంపల్లి యాదవ సంఘం అధ్యక్షురాలు గోగు పద్మ వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి పండుగ స్వామి, డైరెక్టర్లు గోగు మాధవి శ్రీశైలం యాదవ్, పండుగ స్వామి, ఎర్రబోయిన కిష్టయ్య, మనసాని నరసింహ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లపు రాములు, మాజీ ఎంపీటీసీ బండ పద్మ దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగిశెట్టి సుదర్శన్, వంగల గోపాల్, పబ్బు వెంకటేష్, రేఖ, సైదులు, వంగాల ఉపేందర్, ఆగు సత్యనారాయణ, అక్కనపల్లి నగేష్, బొంత మల్లేష్, పోచబోయిన చిన్న నరసింహ, బట్టు నరసింహ, ఆగు ఎల్లయ్య, ఆగు మల్లికార్జున్, మెడబోయిన కృష్ణ వంగాల రవి. సోషల్ మీడియా అధ్యక్షులు గట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఐజేయూ సభ్యులు

## ఐజేయూ ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి





కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ మీడియా అకాడమీ నూతన చైర్మన్‌గా సూర్యాపేట జిల్లాకు చెందిన కె శ్రీనివాసరెడ్డి ఎంపిక పట్ల స్థానిక ఐజేయూ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐజేయూ ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి మాట్లాడుతూ కె.శ్రీనివాసరెడ్డిని మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమించడం శుభపరిణామం అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి కావడం వలన సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బాదె రాము, హరనాథ్, దశరథరెడ్డి, సలిగంటి మురళి, మల్లికార్జున్, పల్లపు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వాసు, దామోదర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చింతా శ్రీనివాసరెడ్డి మృతి పట్ల సంతాపం





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : గుడిబండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతా శ్రీనివాసరెడ్డి మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. తూమాటి వరప్రసాద్ రెడ్డి, వంగవేటి రామారావు, కురుకుంట్ల శ్రీనివాసరెడ్డి, అలివేలు మంగమ్మ, యరగాని లక్ష్మయ్య, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, పులి రాజారావు, అశోక్, ఏడుకొండలు, జీవన్‌లు సంతాపం తెలిపారు.

# మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలు ప్రారంభించడం హర్షనీయం

## నందిగామ కరుణాకర్




మేళ్లచెరువు మేజర్ న్యూస్ః ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం నాడు ప్రతి కుటుంబానికి కరెంట్ 200 యూనిట్స్‌లోపు గృహజ్యోతి పథకం, మహాలక్ష్మి పథకం 500 రూపాయల గ్యాస్ సిలిండర్ మరో రెండు గ్యారంటీలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం హర్షించదగ్గ విషయమని హుజూర్‌నగర్ నియోజకవర్గం యూత్‌కాంగ్రెస్ నాయకులు నందిగామ కరుణాకర్ అన్నారు.

# టైలర్స్ డేని విజయప్రదం చేయండి

## సూర్యాపేట జిల్లా టైలర్స్ యూనియన్ నాయకుల షేక్ బాజీ ఉల్లా



హుజూర్‌నగర్ మేజర్ న్యూస్ః కుట్టు మిషన్ కనిపెట్టి ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పించిన కుట్టు మిషన్ నిర్మాత విలయమ్స్‌హోని స్మరించుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ సోదరులు ఫిబ్రవరి 28న టైలర్స్‌డేని జరుపుకుంటున్నారని సూర్యాపేట జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు షేక్ బాజీ ఉల్లా అన్నారు. మంగళవారం పట్టణంలో పట్టణ టైలర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా టైలర్స్‌డేని ఘనంగా జరుపుకుంటామని నేడు టైలర్స్‌డేని జయప్రదం చేయాలని బాజీ ఉల్లా కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్ నాయకులు మామిడి శ్రీరాములు, పర్వతపు సతీష్, రామారావు, సిగ సత్యనారాయణ, కోలపూడి దేవిడ్, సిలివేరు సోములు, రెబ్బ శ్రీనివాస్, పి. వెంకటేశ్వర్లు సిలివేరు శ్రీనివాస్, ఎలమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు కాల్ నెంబర్-8519942273

భువనగిరి మేజర్‌న్యూస్ఃఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు సమాచారం కోసం మరియు కంప్లేంట్ కు కాల్ నెంబర్-8519942273ని ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి.రమణి తెల్పారు.అదేవిదంగా అవసరమైతే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జి.12 ఇంటర్మీడియట్ కార్యాలయంలో సంప్రదించవచ్చునని తెల్పారు.

# మార్చి-1న జిల్లా వర్క్ షాపును జయప్రదం చేయండి

## - కొండమడుగు నరసింహ



భువనగిరి మేజర్‌న్యూస్ఃమార్చి-1వ తేదిన భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాపును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాటలాడుతు అనేక పోరాటాల చేసి సాధించకున్న ఉపాధి హామి పథకంను కేద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తి వేసే కుట్ర చేస్తుందని దానిని కార్మికులందరు కలసి కట్టుగా పోరాటం చేయాలన్నారు. ప్రతి బడ్జేట్‌లో నిధులను తగ్గిస్తు వస్తున్నారని, కొత్త కొత్త జీవోలను తసుకు వచ్చి కూలీల సంఖ్యను తగిస్తున్నారని,చేసిన పనికి వేతనాలు సరిగా ఇవ్వడం లేదని అన్నారు.అందేకు మార్చి-1 నుంచి 20 వరకు జిల్లా వ్యాప్తంగా సర్వేలు చేసి తీసుకుబోయో పోరాటాల గురించి ఈ వర్క్ షాపులో చర్చించడం జరుగుతుందని తెల్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు పాల్గోంటున్నారని తెల్పారు. గ్రామ,మండల,జిల్లా నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సహకరించాలి

## గుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాస్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : నేటి నుండి వచ్చే నెల 19వ తేదీ వరకు "ఇంటర్మీడియట్" పరీక్షలు ఉన్నందున, పరీక్షలు వ్రాసే విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సహకరించాలని డ్రైవర్, కండక్టర్‌లకు, డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాసే విద్యార్థినీ విద్యార్థులు వారి వద్ద వాలిడిటీ కలిగిన బస్ పాస్/ఒరిజినల్ అధార్ కార్డ్‌తోపాటు ఇంటర్మీడియట్ హాల్ టికెట్ ఉన్నట్లయితే, రూట్‌తో, దూరంతో సంబంధం లేకుండా, పరీక్ష కేంద్రం వరకు వారిని అనుమతిస్తారు. రూట్ బస్సు పాస్ కలిగిన విద్యార్థులను ఎక్స్‌ప్రెస్ బస్సులలో కాంబినేషన్ టికెట్‌తో అనుమతిస్తారు. సెలవు రోజు కూడా పరీక్ష ఉన్నట్లయితే అనుమతించాలని సిబ్బందికి తెలియజేశారు. బస్ పాస్ లేని విద్యార్థులు తప్పకుండా టికెట్ తీసుకోవాలని కోరారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నేటి నుండి తుంగతుర్తి మండల కేంద్రంలో జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2024కు సంబందించిన మొదటి రెండవ సంవత్సరాలకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు ఆయా సెంటర్ల చీఫ్ సూపరిండెంట్లు కె.ప్రభాకర్ రెడ్డి, పి.నీలారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయా సెంటర్ల చీఫ్ సూపరిండెట్లు మాట్లాడుతూ తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ బోర్డు రెండు పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను ఇంటర్ పబ్లిక్ పరీక్షల సెంటర్లుగా కేటాయించడం జరిగిందన్నారు. ఈ రెండు సెంటర్లలో జనరల్ మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 392 మంది, రెండవ సంవత్సరం మొత్తం విద్యార్థులు 361 మంది, ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 74 మంది, 63 మంది హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు వారి ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు నిర్వహిస్తామని నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని కావున విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు జి.శ్రీనివాస్, సిహెచ్ నరేందర్ ఆయా కళాశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాల పంపిణీ కోసం అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి వినతి

## తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి సహకారం అందించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి జి. సూర్యకళ తదితరుల ఆధ్వర్యంలో ప్రతినిధి బృాఎందం రంగారెడ్డి జిల్లా అదనవు కలెక్టర్ భూపాల్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఇళ్ల స్థలాల కేటాయింవు విషయమై విన్నవించగా, సమగ్ర వివరా ల కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను ఆదేశి ంచారని గుర్తు చేశారు. దీని దృాఎష్ట్యా జిల్లా కలెక్టరే ట్ లో అదనవు కలెక్టర్ భూపాల్ రెడ్డిని కలిసి నివేదిక ను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరితగతిన అందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాల విషయంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లు చెప్పా రు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపా రు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగులు, పెన్షనర్లకు నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృాఎక్పథంతో వ్యవహరించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అధికారులు నివేదిక సమర్పించిన తర్వాత మరోసారి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కే.యాదగిరి, ఝాన్సీ రాణి, డి.పవన్ కుమార్, ఝాన్సీ రాణి, అబ్దుల్ సాదిక్, కే. లక్ష్మణ్ రావు, ఎం . స్వర్ణకుమారి, కే.జయసెనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ రిపోర్టర్లను అరికట్టేందుకు రవీంద్రభారతి యాజమాన్యం మార్గదర్శకాలు



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : ఫేక్రిపోర్టర్లను అరికట్టేందుకు రవీంద్రభారతి యాజమాన్యం సెక్రటరీ పేరున ప్రత్యేకమైన మార్గదర్శకాలను రూపొందించి రవీంద్రభారతి ప్రధాన ద్వారాల వద్ద ప్రకటనగా ఏర్పాటుచ ేసింది. సాంస్కృతిక,సాహిత్యకార్యక్రవ ూలకు ఆహ్వానంపత్రికలు ఉన్నవిలేకరులకు మాత్రమే ప్రవేశం కల్పించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే సంస్థలు,వ్యక్తులు, కళాకారులు నిర్వాహకులకు యూట్యూబ్ ఛానల్ ముసుగులో కొందరు ఇబ్బందులకు గురుచేస్తున్నా రనే విషయం యాజమాన్యం దృష్టికి వ చ్చిందని, కార్యక్రమ నిర్వాహకులు ఇబ్బందులు కలగజేసే విలేకరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఇంట ర్వ్యూలు, బైట్లు ఇచ్చేటప్పుడు ఆయా ఛానల్,విలే కరుల విశ్వనీయత పట్ల శ్రద్ధ వహించా లని కోరారు. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధు లను స్టేజీపైకి,వె నుకకు రాకుండా కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రముఖ పత్రికలు, ఛానల్స్ వారికే ప్రవేశం కల్పించాలి,లేనిచే తదనంతర పరిణా మాలకు యాజమాన్యం బాధ్యత వహించదని తెలిపా రు. కళాసంస్థలు,కళాకారులు తమ విలువైన వస్తువ ులు పట్లజాగ్రత్తగా ఉండాలని, అపరిచత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రవీంద్రభారతి యాజమా న్యం సూచిస్తుంది. మరి కార్యక్రమ నిర్వాహకులు ఈ మార్గదర్శకాలను పాటిస్తే బావుంటుంది.

# రిటైర్మెంట్ అయ్యాక సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడుతున్న బడాబాబులు...!

## నగరంలో కొనసాగుతున్న విభిన్న జీవనశైలి..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః నగరంలోప్రముఖ సంస్థల్లో పనిచేసి రిటైర్మెంట్ అయిన బడాబాబులు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడుతున్నారు. కొందరు రాజకీయ నాయకులుగా,ఉద్యమకారులుగా ,మరికొందరు సాహితీ,కళాసంస్థలనిర్వాహకులుగా,రచయితలు,కవులు,గాయనీ గాయకులుగా మారుతున్నారు. కులసంఘా లను,స్వచ్ఛంధసంస్థలను ఎన్జీవోలను ప్రారంభిస్తున్నారు. ప్రైవేట్ రంగసంస్థలకు బోర్డుసభ్యులుగామారి సెకండ్ ఇన్సింగ్స్లోనూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. రిటైర్మెంట్ అయ్యే సమయానికి ఏబాదరా బందీ లేక బాధ్యతలు పూర్తి అయి కుటుంబంలో తమపిల్లలూ మంచి ఉద్యోగాల్లోనో,విదేశాల్లోనో సెటిట్ అయిపోయి ఉంటారు. మరి ఇంక చేసేదేమి ఉంటుంది? సెకండ్ ఇన్సింగ్స్లో తమకు ఇష్టమైన అభిరుచిలో పరుగులు పెడుతున్నారు. మంచిమార్గంలోనే గాక తమనుతాము మోసం చేసుకుంటూ చెడు మార్గాన కూడా పోతున్న ధోరణులు కన్పిస్తున్నాయి. మా డబ్బు మా ఇష్టమనే ధోరణి కొందరిలోప్రబలుతుంది. బిజినెస్లు, రియల్ ఎస్టేట్, మనీ రొటేషన్ చేసుకోవడం ..ఇలా సాగుతుంది సెకండ్ ఇన్నింగ్స్.. నగరజీవనంలో ఇదో కొత్తకోణం...మరి ఈ సెకండ్ ఇన్నింగ్స్ ప్రజలకు మేలుచేసేదిగా ,మానవసంబంధాల మెరుగుకోసం కదిలితే సమాజమూ బాగుపడుతుందనడంలో సందేహం లేదు.

# శ్రీ ఓంకారేశ్వర శివ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





గాజులరామారం మేజర్ న్యూస్ : శ్రీ ఓంకారేశ్వర శివ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం 125-గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ ఓంకారేశ్వర శివ వీరాంజనేయ స్వామి గణపతి సహిత నవగ్రహ దేవాలయాన్ని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సందర్శించి వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరాంజనేయ స్వామి దర్శనంతో కార్యసిద్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ వేణు యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్ బెగ్, సూరారం డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సలహాదారులు అంజన్ గౌడ్, చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ వుల్లారెడ్డి, శ్రీనివాస్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ రాజలింగం, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి వీరేష్, సాయి చరణ్, వీరన్న, మూసాఖాన్, నారాయణ, అరుణ్, నవీన్, జూనైద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు భరోసా

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గత నెల జనవరి 29వ తేదీన గాంధినగర్ డివిజన్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీలోఅధికారులు అక్రమంగా కూల్చిన 20 పేద దళిత ఇళ్ళ కుటుంబాలు, న్యాయం కోసం 29 రోజులుగా చేస్తున్న నిరసన దీక్ష కు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఛైర్మెన్, ప్రొఫెసర్ ఎం.కోదండరాం సంఘీభావం తెలిపారు.పేద దళిత కుటుంబాలకు జరిగిన,ఆస్తి నష్టం మరియు అన్యాయానికి న్యాయం జరిగే విధంగా సమస్యపై వెంటనే హైదరాబాద్ డిస్టిక్ట్ కలెక్టర్ తో సమీక్షించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం తో పాటు వునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని బాధిత కుటు ంబాలకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.నర్సయ్య,మెరుగు శ్రీనివాస్ యాదవ్ ముషీరాబాద్ కన్వీనిర్, జి.రవీందర్ యాదవ్ గాంధి నగర్ డివిజన్ కన్వీనర్,అజయ్ గౌడ్ కవాడి గూడ డివిజన్ కన్వీనర్,ఎస్.వెంకటయ్య ముషీరాబాద్ సెల్ కన్వీనర్ నిరసన దీక్ష కు మద్దతు పలికారు




మంతెనకు 'అతిథి' సత్కారంః తెలంగాణ పోయిట్రీ ఫోరం వ్యవస్థాపక ఛైర్మెన్ మంతెన దామోదరాచారిని రవీంద్రభారతిలో 'అతిథి' సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనువాదకుడు,ఆంగ్లసాహిత్యపండితుడు మంతెన సాహిత్య కృషిగొప్పదని స్పీకర్ అభినందించారు.

# 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నియామకం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రతిపాదించిన 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి మంగ ళవారం ఆమోదించడం జరిగింది. డివిజన్ అధ్యక్షులుగా మొహమ్మద్ లాయక్, వైస్ ప్రెసిడెంట్లుగా రహీం ఖాన్, మోయిన్, మున్నా, అంజద్, రెహనా బేగం వర్కింగ్ ప్రెసిడెంట్లుగా షేక్ కలీం, జి.కిష్టా రెడ్డి, బి.అనిల్ రెడ్డి, ఎండి. అమీర్ అలీ, జనరల్ సెక్రటరీలుగా షేక్ అహ్మద్, డి.శ్రీనివాస రావు, జి.శ్రీలత జాయింట్ సెక్రెటరీలుగా ఎస్కె. అహ్మద్, కె. వెంకటేష్, సిహెచ్.వంశీ, అసిఫ్, అజర్, సెక్రటరీలుగా అసిఫ్ మౌలానా, జాఫర్, వహీద్, లక్ష్మి ట్రెజరర్ విజయ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గురు ప్రసాద్, శ్యామ్, సంగ్రామ్, బేబీ, భరత్, మహమ్మద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలని ప్రతి ఒక్కరికి తెలియజేసి రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు.

# డీసీ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సాయిరెడ్డి నగర్ కాలనీ వాసులు



మేజర్ న్యూస్ ఆల్వాల్ : ఇటీవల నూతనంగా ఎన్నికైన సాయిరెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియే షన్ సభ్యులు మంగళ వారం అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీని, శాలువతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా తమ కాలనీ లో నెలకొన్న పలు సమ స్యలను ఆయన దృాఎష్టికి తీసుకు వచ్చారు. మౌలిక వసతులు కల్పించాలని ఆయనను అభ్యర్థించా రు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యను పరిష్కారిం చాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాలనీ ప్రెసిడెంట్ దిలీప్, కాలనీ వాసులు సహదేవుడు, విజయ్ ప్రతాపరెడ్డి, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి బుక్స్ అందజేత



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి జీకే, గ్రూప్-1, గ్రూప్-2 ప్రిపరేషన్ బుక్స్‌ను ఫౌండేషన్ సీఈవో ఎం.వి. గోనారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జడ్పిటిసి లక్ష్మయ్య, మధుసూదన్ రెడ్డి, గ్రంథాలయ సీనియర్ అసిస్టెంట్ నర్సిరెడ్డి ఉన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు తాగు, సాగునీటిని విడుదల చేయాలి



నేరేడుచర్ల మేజర్ న్యూస్ ః సాగర్ ఎడమ కాలువకు సాగు, త్రాగు నీటిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని కోరారు. నేరేడుచర్లలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గాలలో సుమారు 1,50,00, ఎకరాల భూమి వరి నాట్లు వేశారని, అవి బోర్లు, బావుల ద్వారా రైతులు నాటు వేయడం జరిగిందని ప్రస్తుత తరుణంలో భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లు బావులు ఎండిపోయాయని తీరా పంటచేతికి వచ్చే దశలో పొలాలు ఎండిపోతున్న పంట పొలాలను కాపాడి రైతులకు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్, ఎడ్ల సైదులు, కుంకు తిరుపతయ్య, మొగిలిచర్ల రుద్రమ్మ, నీలా రామ్మూర్తి, శ్రీను తదతరులు పాల్గొన్నారు.

# యువతీ, యువకులకు కబడ్డీ, రన్నింగ్ పోటీలు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ట్రైబల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ నల్గొండ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం నల్గొండ సూర్యాపేట సౌజన్యంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ స్థానిక సూర్యపేట జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్లో యువతీ యువకులకు కబడ్డీ రన్నింగ్ ఆటలు నిర్వహించడం జరిగింది. క్రీడల ప్రారంభకులు బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్షి నరసింహ హాజరై కబడ్డీ మొదటి బహుమతి బాలురు జడ్.పి.హెచ్.ఎస్ సూర్యాపేట రెండో బహుమతి ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సూర్యాపేట కబడ్డీ మహిళలు మొదటి బహుమతి జెడ్‌పిహెచ్ ఎస్ బాలికలు సూర్యాపేట రెండో బహుమతి జెడ్‌పిహెచ్‌ఎస్ సూర్యాపేట రన్నింగ్ బాలురు మొదటి బహుమతి సాయి రాకేష్ రెండో బహుమతి దుర్గాప్రసాద్ బాలికలు రన్నింగ్ మొదటి బహుమతి సాయి ప్రియ రెండో బహుమతి గాయత్రి వీరికి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ సూర్యాపేట ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సునీత, మంజుల, అరుణ భారతి ఉపేందర్ కాల్ రామ్ ఉమాదేవి పిడి విశ్వజ్ఞచారి ట్రైబల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ నల్లగొండ అధ్యక్షుడు శివ సాయి కార్యదర్శి లోకేష్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు చరణ్ తేజ కాజామియా శ్రీనీత రమ్యశ్రీ ఆనంది ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు, క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# మార్చి 1న విజయ్ సంకల్ప యాత్ర సభ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంటు నియోజకవర్గం 5 క్లస్టర్లలో ఈనెల 20న ప్రారంభమైన బిజెపి విజయసంకల్ప యాత్ర నల్లగొండ పార్లమెంటులో ఈనెల 28, 29 మార్చి 1 తేదీన వరకు కొనసాగుతుంది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ పార్లమెంటు స్థానాలలో ఈ యాత్రకు కృష్ణా క్లస్టర్‌గా నామకరణం చేయడం జరిగింది. ఇందులో భాగంగా నల్లగొండ నియోజకవర్గ పరిధిలో ఈనెల ఒకటో తేదీన నల్లగొండ పట్టణం పెద్ద గడియారం సెంటర్‌లో బిజెపి విజయసంకల్పయాత్ర సభను ఏర్పాటు చేయడం జరుగుతుంది అందులో భాగంగా సభకు సంబంధించి స్థానిక పెద్ద గడియారం సెంటర్లో స్థలాన్ని ఈరోజు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, నల్లగొండ పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కనుమంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, విజయ సంకల్పయాత్ర పోతేపాక సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, పెరిక ముని కుమార్, చింతా ముత్యాలరావు, కంచర్ల విద్యాసాగర్, లింగస్వామి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది.

సూర్య



# ప్రతి వాహనాన్ని కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి : ఎస్పీ చందనా దీప్తి



*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి అన్ని జిల్లా ఎస్పీ చందనా దీప్తి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌తో పోలీస్ వాహనాలను తనిఖీ కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నూతన వాహనాలు సమకూర్చడంలో ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారిగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారికి తెలియజేశారు. పోలీస్ అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండీషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలు పాటించుకుంటే డ్రైవర్లుకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు.

# ప్రభుత్వ దావకానలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

## హాస్పిటల్ సిబ్బంది సమయపాలన పాటించాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హాస్పిటల్ సిబ్బంది సమయ పాలన పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ కృష్ణకుమారి అన్నారు. మంగళవారం చింతపల్లి ప్రభుత్వ దావకాన, వీటి.నగర్ పిహెచ్‌సినీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్చి మూడో తేదీ జరిగే పల్స్ పోలియోని విజయవంతం చేయాలని సూచించారు. డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వంశీ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మోత్కూరు బిక్కేరు బ్రిడ్జిని రెండు వరుసల రోడ్డు చేయాలని వినతి



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూరు బిక్కేరు బ్రిడ్జిని రెండు వరుసల రోడ్డుగా చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏ.ఓ. జగన్‌కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దాదాపు 4 దశాబ్దాల క్రితం నిర్మించిన బిక్కేరు బ్రిడ్జి సింగిల్‌గా ఉండటం వల్ల తరచుగా ప్రమాదాలు చోటుచేసకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక లారీలు ఎక్కువగా ఈ బ్రిడ్జి గుండా హైదరాబాద్ వెళ్లడంతో బ్రిడ్జి నాణ్యత లోపించి గుంతలమయంగా తయారైందన్నారు. గుండాల, ఆలేరు, జనగామ, దేవురుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి ప్రాంతాల ప్రజలకు ఈ బ్రిడ్జినే ప్రధాన రహదారి అని చెప్పారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఈ సింగిల్‌గా ఉన్న బ్రిడ్జిని రెండు వరుసలు రోడ్డును చేయాలని ఏ.ఒ. జగన్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

## డిఆర్డిఓ నాగిరెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి అని డిఆర్‌డిఓ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడు పెద్ద చెరువులోని చెరువు పూడికతీత పనులను ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలను రోజు ఎంత పని చేస్తున్నారు. పనికి తగిన వేతనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వన నర్సరీ, నర్సరీలలో 100% మొక్కలు పెరుగుదల వచ్చే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రతి రోజూ అధిక సంఖ్యలో ఉపాధి హామీ పనులకు కూలీలు హాజరై విధంగా చూడాలని తెలిపారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని తెలియ జేసినారు. కార్యక్రమంలో ఏపీఓ కె.శ్రీనయ్య, ఈసీ లక్ష్మీనాచారి, టీ.ఏ అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామల, సీనియర్ మెట్స్ ఉపాధి హామీ పాల్గొన్నారు.

# ఆర్బీఐ ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

## ఎస్బీ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ భారియా

*నల్గొండ జిల్లా బ్యూరో*



మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలపై ఏర్పాటు చేసిన 2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ భారియా మాట్లాడుతూ ప్రజలలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంతోపాటు, ప్రతి ఒక్కరికి ఆర్థిక అంశాల పట్ల సాధికారత కల్పించే విధంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల 26 నుండి మార్చి 1 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, ఎల్డీం శ్రామిక్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు వెంకటేశ్వర్లు, మెప్మా పిడి కరుణాకర్, యూబీఐ ఛీఫ్ మేనేజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి వేడుకలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కక్కిరేణి గ్రామంలో చంద్రశేఖర్ ఆజాద్ 93 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎర్రగడ్డ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్ర పాటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త వేములసైదులు పాల్గొని మాట్లాడారు, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్‌కి లొంగని స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రశేఖర్ అజాద్.అని భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల సహచరుడిగ దేశం గర్వించదగ్గ ఉద్యమకారులల్లో ఒకరుడిగా పోరాడారని, వేముల సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్, గణేష్, చిల్ల యాదగిరి, కన్నెబోయిన నవీన్, నడిగోటి కమలాకర్, మరయ్య, ఆరూరి దామోదర్ , జయసుధ,యాదమ్మ, భార్గవి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే నెల 5న జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

భువనగిరి మేజర్‌న్యూస్ః యాదాద్రిభువనగిరి జిల్లా,జిల్లా ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశంను మార్చి -5వ తేదిన మంగళవారం ఉదయం 10.30 నిమిషాలకు జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి తెల్పారు.ఈ సమావేశంనకు గౌరవ సభ్యులు,జిల్లా స్ధాయి అధికారులు హజరు కావాలని కోరారు.